బుద్ధి పదునెక్కిన జీవులు జీవితంలో తమకు అందవలసినవన్నీ అందలేదనీ, అన్యాయం జరిగిపోతున్నదనీ భావించినప్పుడు ఏ దోవన పోతారో అందులోకే అడుగు పెట్టాను నేనుం.




వ్యవస్థ యిట్లా కుళ్లిపోతున్న దేమిటి? అది సక్రమంగా ఎందుకు లేదూ? అంటూ తెగ మదనపడిపోతున్నాను. అబద్ధం, మోసం, అవినీతి సర్వత్రా సామాన్యమైపోయాయి నీతిగా బ్రతికి పైకి రావటం యీ దేశంలో యీ కాలంలో కల్ల నీతిపరులు అడుక్కో పోతున్నారు.

లక్షమంది నీతిపరుల్లో ఏ ఒక్కడో పైకి తేల్తాడేమో! పైకి తేలే వాళ్లలో చాలాభాగం అవినీతి పరులేనన్నది ప్రత్యక్ష సత్యం. లంచమూ, నల్ల డబ్బూ, దొంగ లెక్కలూ లేకుండా బాగుపడ్డ వాళ్లు అరుదు.

ఈయనగారు ప్రభుత్వం వారికి నమ్మకస్థుడైన వుద్యోగిగా పాతికేళ్లనుంచీ పని చేస్తున్నారు. వుద్యోగంలో ఆఫీసరే. అయినా రిటైరయ్యేనాటికి మాకు నెత్తిమీద అద్దెకప్పేగాని సొంతకప్పుండదని స్పష్టమైంది లోకరీతిగా పోయుంటే కథ మరోవిధంగా వుండేది! శిబిచక్రవర్తీ, రంతి దేవుడూ, హరిశ్చంద్రుడూ కూడా చాలా కష్టాలు పడ్డట్లు మా చిన్నబ్బాయి తెలుగు వాచకంలో మంచి వల్లెవేస్తుంటాడు. మేము చిన్నప్పుడు చదివిన పాఠాలే! వాళ్లకు లాగా మాకూ దేవుడు ఆఖర్లో సకల సంపదలూ

దయచేయగలిగేవాడన్న అనుమానం కూడా లేదు నాకు ! నాచకాల నీతికీ ఆనందానికీ అవినాభావ సంబంధమున్నట్లూ, నీతికి తోబుట్టువే తృప్తి అయినట్లూ, నీతిమంతులకు ఆఖరికి స్వర్గలోకం దొరికే తీరుతుందన్న భ్రమలూ ఎందుకిలాగ కల్పించబడుతున్నాయన్న పశ్న కలుగుతుంది.

ఇప్పుడు యిన్ని ఆలోచనలూ నా చుట్టూ ముసిరి నన్ను పీడిస్తున్నాయంటే దానిక్కారణం వుంది. మా అమ్మాయి ఇంటరు పరీక్షలు రాస్తున్నది, రోజూ నసుగుడే — "నేనెప్పుడూ రోజూ కష్టపడి పుస్తకాల్ని అర్ధరాత్రిదాకా చదవాలి ! మా క్లాసమ్మాయిలు చక్కగా అవుటయిన ప్రశ్నాపత్రాలు చూసుకుని ఎనిమిదింటికే నిద్రపోతున్నారు. నాకేమో ఎవరూ పేపర్లు తెచ్చివ్వరు !... నిన్న నా స్నేహితురాలు లక్ష్మికి ఎంత కోపం వచ్చిందో. 'రేపు రాబోయే జువాలజీ పేపరు ఇంగ్లీషుది దొరకలేదు, తెలుగుది దొరికి చచ్చింది, దీన్ని ఇంగ్లీషులోకి మార్చుకోవాల్సివచ్చింది' అని తెగతిట్టుకుంది ... నాలాగా నెత్తిన చదవాల్సి వుంటే ఏమనేదో !" ఈ ప్రకారంగా రోజుకోరకంగా గొణుక్కుంటున్నది పాప. దాని అవస్థ చూడలేక దానికి సమాధానం చెప్పలేక నేను యిన్ని ఆలోచనలు చేస్తున్నాను. ఏదో ఒక సందర్భంగా యిలాంటి ఆలోచనలు చాలాసార్లు చేశాను. ఈ వ్యవస్థలో యింత అన్యాయం యిలాగా పండిపోయింది గనుక, ఇహ యిది నాశనమై పోవాల్సిందేనన్న నిశ్చయానికి వస్తున్నాను ...

నేను యిలాగా ఆలోచించుకుంటూ బాధపడుతూ వుండగా పనిమనిషి హసీనా ధనధనా లోపలికి వచ్చింది. ఆ మనిషి నడక తీరే అంత. అయిదున్నర అడుగుల ఎత్తూ, పలుచగా వుండి గట్టితనం గల దృఢమైన శరీరమూ, పోషణలేక మొటు తేలినా ఆకర్షణీయమైన ముఖకవళికలూ, మెడని కావలించుకున్న బహునల్లని పూసలదండా, ఖంగున మోగే గొంతూ— ఒకసారి చూసిన వారెవరైనా ఆసక్తితో రెండోసారి చూసి తీర్తారు హసీనాను. దానికి ముప్పైయేళ్లు దాటి వుంటాయేమోగాని ఇరవైయేళ్ల బాల కుమారి వన్నట్లు చకచకలాడిపోతూ, తనలో ఎవరికీ తెలీని నిగూఢమైన గొప్పదనమున్నట్లు విరగబడిపోతూ వుంటుంది.

ధన ధనా నడుస్తూనే 'గిన్నెలు బయటేశారా ?' అన్నది. యజమానురాలి నన్న గౌరవంలేదు. అడగటంలో వినయంలేదు !

'సాయెబులంతే!' అన్నాడు జవాను కొండయ్య.

'దూదేకుల వాళ్లు కూడానా ?' అంటూ కొక్కిరించాడు ప్రక్కింటి జవాను త్రిమూర్తులు మెల్లగా.


హసీనాని ఎదురుగా ఎవరూ ఏమీ అనరు!

రంజాన్ నెలలో భర్త, పిల్లల క్షేమం కోసమంటూ పగలంతా ఉపవాసముండి, ఎంగిలి కూడా మింగకుండా వుమ్మేస్తుంది హసీనా. గారిపీ వెల్లో దస్తగిర్ స్వామి మొక్కు తీర్చుకోవడానికి ఫకీర్లని పిలిచి, మేలా చేయించి, ఒక మేకను కోసి విందు చేసింది... చెయ్యాలనుకున్న ప్రతి పనినీ ఎలాగో పూర్తిచేస్తుంది మేకని ఏ వూళ్లోనో రాత్రికి రాత్రి దొంగలించి తెచ్చివుంటుందని నాకు అనుమానం. ఎందుకంటే పండుగ ఖర్చుకు లేదని అంతకు ముందు రోజే నన్ను అయిదురూపాయలు ఎడ్వాన్సు అడిగింది. మేకను కొనడం సామాన్యమా ? యాభై రూపాయలు లేనిదే పిల్ల మేక కూడా రాదు! అయినా అలగా వాళ్లకి నీతినియమాలేమిటి?! ఇహ సినిమాల సంగతి సరేసరి! వారానికో సారైనా పిల్లాజెల్లాతో ఒక సినిమా చూస్తుంది. మర్నాడంతా చాలా హుషారుగా వుంటుంది. డబ్బులా ? గేటు కీపరు తెలిసిన వాడై పిల్లలందర్నీ టికెట్లు లేకుండానే లోపలికి ఒదుల్తాడట సినిమాకథ, జోకులు, పాటల కూనిరాగాలు— అబ్బో, రెండురోజుల వరకూ మాటాడ్డానికి చాలా సరుకు. నిజం చెప్పాలంటే హసీనాని చూస్తే నాకు కొంత అసూయ కలుగుతుంది కూడా. నేను సినిమా చూసివస్తే విమర్శిస్తానుగాని సంతోషించలేను. హసీనా కంటే ఎక్కువగానే పండుగలు చేస్తాను గాని అందులో తృప్తిలేదు!... ఆ ఒక అలగా మనిషిని గురించి యిన్ని ఆలోచనేమిటి ?

'అబ్బో, పెద్దబాబు! అడిగితేవరో అడగండి!' అన్నాడు త్రిమూర్తులు ఒకనాడు హసీనా లేనప్పుడు.

నేనడిగినప్పుడు ఒక్క నిముషం సమాధానం చెప్పకుండా నావేపు సూటిగా చూసింది. దాని సొంత విషయాలు అడిగే హక్కు నాకు లేదని ఆ చూపుతో ఆ నిముషంలో నాకు తోచింది తరువాత సౌమ్యంగానే చెప్పింది: 'నేను గెడ్డపిల్లని' అని. మిగతాది కొండయ్య చెప్పాడు తర్వాత. ఇది మొగుణ్ణొదిలేసి దూదేకుల సుభానీతో లేచొచ్చింది. సుభానీ యిక్కడ వెల్‌ఫేర్ హాస్టల్లో పనిచేస్తాడు. వాళ్ళకు ఆరుగురు కొడుకులు. అబ్బో, వాళ్ళు అసాధ్యులు. పిల్లడికి పదేళ్లు నిండకుండానే ఏ హోటల్లోనో పనికి పెడతారు. వాడికి తిండి జరగా జీతం యింటికొస్తుంది అంతా సంపాదనే వాళ్ళకి అందుకే అంత స్టైలా పచారుగా కన్పిస్తుంది హసీనా

రెండు నెలల క్రితం సుభానీ వాసెక్టమీ ఆపరేషన్ చేయించుకోగా ఏదో గొడవై పోయి బరువు పనులకు పనికి రాకుండా పోయాడు. వుద్యోగం పోయింది అప్పుడే వాణ్ణి చూశాను. చూసి యిడుసుకున్నాను. పొట్టిగా, నల్లగా, బుంగమీసాలతో వున్నాడు. అందులోనూ అనారోగ్యంతో బాధపడుతున్నాడేమో, మరీ వికారంగా కన్పించాడు నా కళ్ళకి. వాడి చిన్న కళ్ళు మాత్రం మెరుస్తూవున్నవి. వాడిని



ఆంధ్రపత్రిక దినపత్రికలో
ఆడవాళ్ళకి అన్ని ఆకర్షణలే వెలువడుతున్నాయి !

స్త్రీల దృష్టిలో మీరు చాలా పొట్టివారా?



తన వాడైన పురుషుడు పొడవుగా వుండాలని ప్రతి స్త్రీ కోరుకుంటుంది. జీవితంలో ఏ రంగంలో నైనా సరే. వ్యక్తికి ప్రగతి-నవలతను తెచ్చిపెట్టే మూలకారణాలలో ఒకటి వ్యక్తి ఎత్తు.

ఇపుడు మీరు మీ ఎత్తును కేవలం 10 రోజుల్లో లేక అంతకు తక్కువ కాలంలో 5-15 సెం.మీ. పెంచుకోగలరు.


హామీతో కూడిన న్యూ హైట్ పద్ధతి. ఎత్తు ఎలా పెంచుకోగలరో తెల్పుతుంది. లేకపోతే మీ పైకం వెంటనే వాపసు చేయబడును.

సాగదీసే యంత్రాల అవసరం లేదు — బాధాకరమైన పరికరాల అవసరం లేదు — నాసిరకమైన మాత్రల అవసరం లేదు.

"ఇదిగో, మీరు ఎత్తును అధికం చేసుకోగలరనడానికి ఇదే ఋజువు!"
ఇదివరలో, బాల్యావస్థ దాటగానే ఎత్తు పెరగడం అసంభవమని విజ్ఞానవేత్తలు అభిప్రాయపడ్డారు. కాని ఇటీవల లభ్యమైన వివరముల ప్రకారం వారి అభిప్రాయం అసత్యం అని ఋజువయింది. మచ్చుకు ఒక ఉదాహరణ: టేనిస్‌వార్ ఆటగాళ్ల చేతులలో, బంతి విసిరే చేయి సాధారణంగా రెండో చేతి కంటే 2-3 అంగుళాలు ఎక్కువ పొడవుగా వుంటుంది. ఈ అదనపు పొడుగు బాల్యావస్థ దాటిన పిమ్మటే పొందడం జరిగింది. ఆటగాళ్లు తమ అంగాల పొడుపు పెంచుకోగల్గినట్లు, మీరు కూడా మీ కాళ్ల పొడుగునే కాక మిగిలిన పూర్తి దేహపు పొడుగును పెంచుకోవడం సాధ్యం. దీన్ని మీరు వైజ్ఞానికంగా సాధించగలరు. మీరు ఎత్తును న్యూ హైట్ పద్ధతి సహాయంతో, కృత్రిమ కాంట్రాప్షన్లు లేకుండా, ఎలాంటి శారీరక హానికి గురికాకుండా పెంచుకోగలరు.

వైజ్ఞానిక పద్ధతి
న్యూ హైట్ పద్ధతి ప్రత్యేకమైన స్విస్ మాత్రం ఆధారంగా గల క్రొత్త పద్ధతి. ఇది సంపూర్ణ దేహాన్ని పునఃప్రక్రియం చేస్తుంది ఎత్తును అధికం చేయడానికి తోడ్పడే అన్ని అంగాలు — శరీర అంగ భంగిమ మరియు శరీరపు బిత్తు మధ్యగల సంబంధం, ఆహారం-పోషణ మరియు ప్రత్యేకమైన వ్యాయామం ఇందులో చేర్చబడ్డాయి. న్యూ హైట్ పద్ధతి స్త్రీ పురుష భేదం లేకుండా అందరికీ సమానంగా లాభం చేకూరుస్తుంది. సులభంగా సాధించగల్గిన ఈ కార్యక్రమంలో సాగదీసే యంత్రాలు, మాత్రలు, మందులు, ఇతరత్రా సాధనాలు — వీటి అవసరం ఏమాత్రం లేదు. మీకు అవసరమైనదల్లా న్యూ హైట్ పద్ధతి పని చేసే విధానపు జ్ఞానం మరియు పొడుగు ఎదగాలన్న మీ ఆకాంక్ష.

మీ సంతృప్తికి హామీ, లేకపోతే మీ పైకం వాపసు
ఎత్తు అధికం అంటే ఎక్కువ సఫలత. పొడవైన వారు ఎదుటి లింగము వారిని ఎక్కువ ఆకర్షిస్తారని, మంచి ఉద్యోగాలు పొందగలరని, ఎక్కువ సంపాదించగలరని, అందరి మర్యాదనున్నవలకు పాత్రులవుతారని పొట్టివాళ్లతో పోలిస్తే జీవితంలో ఎక్కువ సుఖాన్ని పొందగలరని పరిశోధనలద్వారా తేలినది. ఎలాంటి షరత్తులు లేకుండా మీ పైకం వాపసు చేయబడుతుందనే హామీపై న్యూ హైట్ పద్ధతిని అనుసరించి చూడండి. 10 రోజుల లోపల మీకు పూర్తి సంతృప్తి లభించని పక్షంలో వెంటనే వెనుకకు పంపి మీ పైకం వాపసు పొందండి. (పి.ఎఫ్. ఛార్జీలు మినహాయించి)



న్యూ హైట్
(ఆర్డర్ డిపార్ట్‌మెంట్ ఎస్‌హెచ్-21) మెహతా మహల్, 15, మ్యాథ్యూ రోడ్, బొంబాయి-400 004.

సంతృప్తికి హామీ. లేకపోతే మీ పైకం వాపసు.

న్యూ హైట్ (ఆర్డర్ డిపార్ట్‌మెంట్ ఎస్‌హెచ్-21) మెహతా మహల్, NH-21-TEL
15, మ్యాథ్యూ రోడ్, బొంబాయి-400 004. SW-19
నేను పొడవు కావాలని కోరుకుంటున్నాను. 10 రోజుల పాటు ఇంటిలో ఉచితంగా ఉపయోగి/ప్రయత్నించుటకై వెంటనే న్యూ హైట్ పంపు ప్రార్థన నాకు పూర్తి సంతృప్తి లభించనిచో నేను అన్నీ త్రిప్పి పంపగలను. తక్షణమే పైకం వాపసు చేయగలరు (పి. ఎఫ్. ఛార్జీలు మినహాయించి)
సరియైన గడిలో ☐ గుర్తు పెట్టండి.
☐ రిజిష్టర్డ్ పోస్ట్ పార్సెల్ ద్వారా పంపండి. నేను రూ. 38 (మరియు రూ. 6, పి. ఎఫ్. ఛార్జీలు) చెక్/డ్రాఫ్ట్/పోస్టల్ ఆర్డర్/ఎమ్.ఓ నం. ________ తేది ________ ద్వారా పంపుతున్నాను.
☐ వి.పి.పి ద్వారా పంపండి. పోస్ట్‌మాన్‌కు రూ. 44 చెల్లించుటకు అంగీకరిస్తున్నాను.
పేరు ____________
చిరునామా ____________ సంతకం ____________

Interstellar

## హసీనా

మాశాక హసీనా గర్వానికి కారణం అసలు అర్థం కాకుండా పోయింది

"మా నాలుగో వాడికి ఎనిమిదో ఏడు. అయినా మా పెద్దాడికంటే బలంగా వుంటాడు. వాడిని చూసిన వాళ్ళంతా పదమూడేళ్ళా ? అని అడుగుతారు అంత పుష్టిగలవాడు ! వాణ్ణి యీ నెల్లినుంచీ యీ పక్కవీధిలో కొత్తగా పెట్టిన హోటల్లో పనికి పెట్టాను" అన్నది మొన్న. ఆ మాట తీరులో ఏంత గర్వమో ! తన కొడుకు బలానికి ఏదో ఒలింపిక్ మెడల్ రాబోతున్నట్టు ! గిన్నెస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో పేరు ఎక్కబోతున్నట్టు !

"ఆ, ఎనిమిదేళ్ళ వాడినా ! అప్పుడప్పుడూ ఇక్కడికి నీ వెంటబడి వస్తుండేవాడే, ఆ చిన్న పిల్లాడేనా ? అంత చిన్నవాడినా ! వెళ్ళాడా ?" అన్నాను సిరియాళుడి తల్లితో పార్వతీదేవి అన్నట్టు. హసీనా నవ్వేస్తూ "వాడికి నా దగ్గరే పడుకోవటం అలవాటు. హోటల్లో పడుకోనని పారిపోయొచ్చాడు ఏడుస్తూ. మళ్ళీ పొద్దున్నే తీసకెళ్ళి దిగబెట్టి వచ్చాడు వాళ్ళయ్య: పని నేర్చుకోవాలి గదా" అన్నది ఇది రాక్షసత్వానికి పరాకాష్ఠగా అనిపించింది నాకు ఎనిమిదేళ్ళ వాడంటే ఎంత పసివాడు ! సినిమాల కోసం, సరదాల కోసం డబ్బులు తెమ్మని ఎండ పాలలో దింపేసింది ! డబ్బు మనిషిలోని మమకారాల్ని మింగెయ్యడమంటే యిదే ! అలగా వాళ్ళకి మమకారాలూ వుండవా ?

మా చిన్నవాడు మూడేళ్ళ బాబీకి విరేచనాలు పట్టుకున్నవి. పేరున్న పిల్లల స్పెషలిస్టుకి చూపించి అతను చెప్పినట్టు మందులు తెచ్చి వేస్తూనే వున్నాము. మూడు రోజులు గడిచినా అవి తగ్గనేలేదు. నాలుగో రోజుకు పిల్లవాడు వాడిన తోటకూర కాడలాగా వాలిపోతున్నాడు. నాకు కళ్ళనీళ్ళు తరవాయిగా వున్నది. పిల్లవాడిని చూస్తే ఎన్నో భయాలు పుట్టుకొస్తున్నవి. ఒక చిన్న పిల్లవాడి విరేచనాలు నయం చెయ్యలేని వైద్యశాస్త్రం మీద విరక్తి పుట్టింది... అప్పుడు నేనైతేంటా మందులన్నీ వెయ్యను!" అన్నది హసీనా గర్వంగా నిలబడి. ఏంతైనా ఆరుగురు బిడ్డల్ని పెంచిన మనిషి దాని వుపాయమేమిటో కనుక్కుని పిల్లవాణ్ణి బాగు చేసుకుందామన్న ఆత్రంతో "అయితే నువ్వేం

చేస్తావ్?" అనడిగాను. ఏదో గొప్ప రహస్యాన్ని దాచి పెడుతున్నట్లు గుంభనగా నవ్వింది హసీనా "మాకో పద్ధతి వుంది లెండి. ఆ పనిచేస్తే విరేచనాలు పరిగెత్తుకు పోవాల్సిందే!" అన్నది "ఆహా! అదేమిటో నాకు చెప్పాలి?" అన్నాను బలవంత పెడుతూ. కాసేపు బెట్టుచేసి ఆఖరికి చెప్పింది: "ఒక వస్తువు తీసుకోవాలి... దాని పేరు చెప్ప కూడదు... దాన్ని నిప్పుమీద కాల్చి మణికట్టు మీద వాత పెడితే తగ్గిపోతై" అన్నది ఇంతకీ ఆ వస్తువేమిటో చెప్పదేమిటి? అది మనింట్లో వుండేదో, వుండనిదో. దాన్ని సంపాదించుకొని చికిత్స ప్రారంభించటానికి ఆలస్యమౌతుందేమో! కొంతసేపు బతిమాలాక నా మీద దయతలచి వరమిస్తున్న రాణి లాగా మొహం పెట్టి సెలవిచ్చింది: "దాని పేరు చెప్పకూడదు! పేరు చెప్తే మందు పనిచెయ్యదు! అది మన యింట్లో వుండేదే. చారులో వేసేది. తెల్లటిది" అన్నది. కొంచెంసేపు ఆలోచించి "వెల్లుల్లిపాయా?" అన్నాను అడిగితే అవుననదు, కాదనదు. ఆఖరికి నవ్వుతూ దయగా అన్నది: "నేను రేపు దాన్ని తెచ్చి మీకు చూపిస్తానులెండి" అని.

దేవుడి దయవల్ల బాబిగాడి విరేచనాలు ఆ రాత్రికి తగ్గనై. డాక్టరుగారి మందు పని చేసింది. వైద్యవిజ్ఞానం యింతగా పగతి సాధించాక విరేచనాలు తగ్గకపోవటం ఏమిటి! చాలా సంతోషంగా వున్నాను

హసీనా నవ్వుకుంటూ వచ్చింది "బాబుకి ఎటా వుంది?" అన్నది రాగానే. నిన్నటి మాట జ్ఞాపకం వచ్చి "ఆ వస్తువు తెచ్చావా?" అన్నాను. బొడ్లో నుంచి వెల్లుల్లి రెబ్బ తీసి చూపించింది నాకు నవ్వు ఆగలేదు అలగా వాళ్ళ మూర్ఖత్వం యిట్లా వుంటుందన్నమాట! "దీన్ని కాల్చి వాత


# ఇది మీకు చాలా ఉపయోగం

మీ నిత్య వ్యవహారాలకు "వ్యవహారదర్శిని" అనే తెలుగుపుస్తకం చాలా ఉపయోగం. అందులో ఏదైనా ఆస్తి కొనేటపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఏదైనా ఉత్పత్తి, వ్యాపారం చేయాలంటే, దేనికెవరివద్ద ఎలా వైసెన్సు తీసుకోవాలి, వివిధజాతుల వివాహ, విడాకులని బంధనలు, స్త్రీపురుషుల ఆస్తిహక్కులు, ఎవరితోనైనా ప్రమాదం రాబోతే పోలీసురక్షణకు ఎవరికెలావ్రాయాలి. ప్రభుత్వ ఉచితఇండ్లస్థలాలు పొందటానికి ఎవరికెలాదరఖాస్తు వ్రాసిపంపుకోవాలి, నోట్సు, దస్తావేజులు, ఒప్పందాలు, పత్రాలు, పిటీషన్లు, ఫిర్యాదులు, ఉత్తరాలు ఎలావ్రాయాలి వాటివివిధ నమూనాలు, అనేక చట్టాలవివరాలు ఇలాంటివెన్నో మీకుఉపయోగపడేలా, తెలిసేలా వ్రాయబడ్డాయి. 300పేజీలపుస్తకం. ధర రూ. 12. పోష్టుఖర్చులదనం. దేశసేవప్రచురణలు, 2. ఇందిరానగరు, వెంగలరావునగరువద్ద, హైదరాబాదు-500890 కు ఉత్తరంవ్రాసి మీఉపయోగానికోపుస్తకం వి.పి. పోష్టుద్వారా పొందండి



Grams : TECHMINE Phone . 576

# Visveswaraiah Memorial Insti ute of

# TRAINING TECHNOLOGY & MINE SURVEYING

Z. P. HIGH SCHOOL ROAD, GUDUR - 524101, Nellore Dt. A. P.

## ADMISSION NOTIFICATION

1. **MINE SURVEYING** (Mine Surveyor's Competancy Examination)
2. **MINE FOREMAN.** (Foreman Competancy Examination)

విద్యార్హతలు : S. S. C (ఇంటరు, గ్రాడ్యుయేట్లకు ప్రాధాన్యత)


ఎగ్జామినేషన్ అథారిటీ : బోర్డు ఆవ్ మైనింగ్ ఎగ్జామినేషన్స్, ధన్‌బాద్.

కోర్సు కాలపరిమితి : రెండు సంవత్సరములు. పై ఉద్యోగములు భారతదేశంలో చాలా కలవు. విదేశాలలో మరెన్నో. వెంటనే నెలకు రూ. 1000/- పైబడు ఉద్యోగము పొందగలరు.

పై విషయములు ఎంప్లాయిమెంటు అధికారులతోను, మైనింగు అధికారులతోను సంప్రతించి ధృవీకరించుకొనవచ్చును. అప్లికేషన్, ప్రాస్‌పెక్టస్ కొరకు రూ. 5/- వెంటనే ఎం. ఓ. చేయుండి.

ఆఖరు తేదీ *30—11—82*

V. V. REDDY, Director






పెడితే విరేచనాలు తగ్గుతాయా? వెంటనే డాక్టరు దగ్గరకు తీసుకెళ్ళి తగిన మందు వెయ్యాలి! మీరు యిటువంటి వైద్యాలు చేసి పిల్లల్ని పాడు చేసుకుంటారు!" అన్నాను.

హసీనా నిటారుగా నిలబడ్డాది. తల పొగరుగా పైకెత్తింది. నన్ను గుచ్చిగుచ్చి చూస్తూ "అవును! నాకు డాక్టరు దగ్గరకు తీసుకెళ్ళడానికి డబ్బులుంటే యిదంతా ఎందుకు చేస్తాను!" అన్నది నెమ్మదిగా.

ఏం మనిషి?! నిన్న నేను ఠీవిగా నాకు యిచ్చిన సలహాలు నన్ను మోసం చెయ్యడానికా? నాకా సలహా ఎందుకిచ్చినట్టు? తను నమ్మని ఆ బోడి సలహా యివ్వటానికి అంత బెట్టు చేసిందేం?

కోపంగా హేళనగా ఏదో అనబోతూ పైకి చూశాను. ఏ మాత్రం తొణక్కుండా నన్నసి పెదాలు బిగబట్టి నేలను చూస్తూ నిలుచున్న ఆ మనిషిని ఆశ్చర్యంగా చూశాను. హసీనా మేరు పర్వతంలా చాలా ఎత్తుగా కన్పించింది.

అకస్మాత్తుగా నాకు ఏదో సత్యం మెరుపులా స్ఫురించింది. డబ్బుంటే తన పిల్లలకి వాతలు పెట్టకుండా డాక్టరు దగ్గరికి తీసుకెళ్ళేదా?!... అయితే.. డబ్బుంటే తన పిల్లల్ని పసితనంలోనే పనికి పంపెయ్యకుండా కడుపులో పెట్టుకునేదా?... ఇదంతా తెలిసీ, యింకా నవ్వుతూ బ్రతకటానికి ప్రయత్నిస్తున్నదా?!..

మానసిక సంస్కారాలు, ప్రకృతి సహజమైన మమకారాలు— బతుకులో అనుభవించగలవన్నీ ధన ప్రవాహపు సుడి గుండాల్లో చిక్కుబడి మళ్ళా తిరిగిపోతూ, శుష్కపుటాలోచనల ఎండ మావుల్లో ప్రతిఫలిస్తున్నా కన్పించాయి.

గర్వంగా సాగివున్న ఆమె మెడను ఆత్మీయంగా చుట్టుకొని వుండి, పక్కగా జారిపోతున్న నల్లపూసల దండ శిఖరం పైకెక్కిన పాములాగా, ఆమెను పవిత్ర జీవితంలాగా ఆమెకు గొప్ప ఆభరణమై అందాన్నిస్తున్నది.

ఆ మనిషి పట్ల ఏదో అపచారం చేశానన్న భావం నన్ను కలచివేసింది. ఆ మనిషి ముందు నా ఆలోచనలు నాటి నీతి నియమాలతో సహా అల్పమై నిలిచి మూగవై పోగా హసీనాకు సమాధానం చెప్పలేక పోయాను!